## స్నేహితునికి అండగా నిలిచి 30,000 ఆర్థికసాయం

### అందజేసిన 1987-1988 బ్యాచ్ స్నేహితులు



**చిగురుమామిడి ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):**

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికీ చెందిన దొబ్బల మల్లయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషమం తెలుసుకొని దొబ్బుల మల్లయ్య కి 1987–1988 బ్యాచ్ స్నేహితులు అందరూ కలిసి 30000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బి. లక్ష్మయ్య, బి. సురేందర్ రెడ్డి, సిహెచ్. అంజయ్య, నాగయ్య, జి. సిహెచ్. బాలయ్య, ఎన్. తిరుపతి, ఎస్. ప్రభాకర్ రెడ్డి, ఎమ్. రవి, ఎమ్. కొమురయ్య, బి. కుమారస్వామి, బి. జితేందర్, సిహెచ్. లక్ష్మయ్య (పెద్ద). వి. బాలయ్య, కేవీఎన్ మూర్తి, ఎండీ. రసుల్, కే. రాం రెడ్డి, ఎస్. మహేందర్ చారి ఏ. మహేందర్, వి. అంజయ్య, ఏ. రవీందర్, బీ. పాపిరెడ్డి, ఏ. రవీందర్ (టీచర్), కే. రాంరెడ్డి, కే. రాజకుమారి, సిహెచ్. పర్శరాములు, సిహెచ్. రాజమల్లయ్య, ఎస్. శ్రీలత, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్టాల్ పోటీలకు కేజీబీవీ విద్యార్థినిలఎంపిక

### రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్టాల్ పోటీలకు కేజీబీవీ

**వేలేరు ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):**



వేలేరు మండల కేంద్రంలోని గొల్లకిష్టంపల్లి విద్యార్థినీలు స్రవంతి, అర్చనలు ఎంపికైనట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె. స్రవంతి తెలిపారు. ఇటీవలే నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో బాలికల విభాగంలో ప్రతిభ కనబరిచి ఈ నెల 3, 4 తేదీ లలో మెదక్ జిల్లా తూప్రాన్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి మరియు పాఠశాల ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయురాలు కిరణ్మయి విద్యార్థినులను అభినందించారు.

## స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రన్ దీర్ రెడ్డి

**వేలేరు ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):**



వేలేరు మండలం కమ్మర్ పేట మరియు బండ తండా గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన డా. రన్ దీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం 100% ఇంటి పన్ను నల్ల పనులు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. బండతండా గ్రామ పంచాయతీ లోని స్మశాన వాటిక వద్ద బోరులో మోటర్ కావాలని వేలేరు ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి బోర్ మోటార్ ఇప్పించే ప్రయత్నం చేస్తామని ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి తెలిపారని స్పెషల్ ఆఫీసర్ అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రవీందర్ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను కలిసిన ఆర్‌పిలు

**జగిత్యాల ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):**



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆర్ పి లకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇప్పించుట మరియు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్ పి ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## విశ్వశాంతి హై స్కూల్లో రెడ్ డే వేడుకలు




**కోరుట్ల ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):**

కోరుట్ల పట్టణం లోని గడి బురుజు వద్ద గల విశ్వశాంతి హై స్కూల్లో రెడ్ డే వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులు ధరించి రంగుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ మరియు ప్రిన్సిపాల్ చీటీ సత్యం రావు లు మాట్లాడుతూ%ొ%. విద్యార్థులలో రంగుల పట్ల అవగాహన కల్పించడమే దీని యొక్క ఉద్దేశ్యం అని విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్కేటింగ్ క్రీడాకారులు

### అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):**

పట్టణానికి చెందిన అద్వైత్, అభినవ్ సాయి, మరియు ప్రీతం స్పీడ్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ స్థాయి స్పీడ్ స్కేటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మరియు బ్రాంజ్ మెడల్ సాధించగా గౌరవ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలువగా క్రీడాకారులను సత్కరించి, అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు పెద్దలు. విద్య ఎంత ముఖ్యమో శారిరక దారుద్యం అంత ముఖ్యమని చదువు ఎంతనో ఆటలు అంత ముఖ్యమని నేటి సాంకేతిక... సోషల్ మీడియా తో పిల్లలో క్రీడా స్ఫూర్తి తగ్గింద న్నారు. మంచి ఆరోగ్యం... మంచి అలవాట్లకు క్రీడలు ఎంతో అవసరమన్నారు. గ్రామీణ, చిన్న పట్టణాల స్థాయి నుండి క్రీడా కారులు ఎదగాలన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. క్రీడాకారుల కోసం అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానన్నారు. స్కేటింగ్ కోసం ట్రాక్ ఏర్పాటుకు నిదులు మంజూరు చేస్తా అని అన్నారు. పిల్లలు క్రీడల్లో రాణించడానికి తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు.



## ప్రవాసి కార్యకర్తలు వార్డ్ కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించాలి

**జగిత్యాల ఫిబ్రవరి 02 (ప్రజామంటలు)**

"గావ్ చలో బస్తీ చలో" అభియాన్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ ప్రవాసి ఈ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ.. "గావ్ చలో బస్తీ చలో" అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రవాసి కార్యకర్తలను నియమించడం జరుగుతుంది,ఈ ప్రవాసి కార్యకర్తలు ప్రతి వార్డ్ లో మరియు ప్రతి వీధికి వెళ్లాల్సి ఉంటుంది ఆ ప్రవాసి కార్యకర్త ఆ వార్డ్ లో ఒక రోజు మొత్తం తిరుగుతూ వార్డ్ స్థితిగతులను పరిశీలించి ఆయా వార్డ్ లలో బూత్ కమిటీలను అధ్యయనం చేసి అక్కడ ఉన్నటువంటి వివిధ సంఘాల నేతలను మరియు కవులు కళాకారులు క్రీడాకారులను కలిసి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరించి ఆ వార్డ్ లోని సమస్యల గురించి చర్చలు జరపాలి.పేదల సంక్షేమం మహిళా సాధికారత అంతర్గత బాహ్య భద్రత సాంస్కృతిక పునరుద్ధరణ విదేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచడం వంటి అనేక రంగాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో






బిజెపి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా ఊహకు కూడా అందని సాధారణ అభివృద్ధి సాధించింది, అభివృద్ధి దార్శనిగతకు కేంద్ర రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా 2024 లోక్సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగొట్టి యావత్ దేశ ప్రజలను విశ్వాసాన్ని చూరగొ నాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, రంగు గోపాల్, కన్వీనర్ గాదాసు రాజేందర్, కో కన్వీనర్ బడే శంకరన్న, పవన్ సింగ్, బైరి రాజేందర్, మామి డాల రాజగోపాల్, మర్రిపల్లి సాగర్ మమత, లక్ష్మి, పుష్ప, మధు రిమ బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పట్టణ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పావని కంటి ఆసుపత్రిలో ఉచిత శస్త్ర చికిత్సలు

### అద్దాలు, మందులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





**జగిత్యాల ఫిబ్రవరి 2( ప్రజా మంటలు):**

పావని కంటి ఆసుపత్రి ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి, ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డా. విజయ్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, పిట్ట ధర్మరాజు, బొడ్ల జగదీష్, అవారీ శివ కేసరి బాబు, తోట మల్లికార్జున్, డిష్ జగన్, కూతురు రాజేష్, హాస్పిటల్ సిబ్బంది, నాయకులు తదితరులు ఉన్నారు.

## పల్లెల్లో ప్రత్యేక పాలన

**రాయికల్ ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):**



గ్రామపంచాయతీలో నేటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం కానుంది. ఐదేళ్లపాటు కొనసాగిన సర్పంచులు గురువారం పదవి కాలం పూర్తి చేసుకుని వీడ్కోలు పొందారు. గతంలో సర్పంచుల పదవి కాలంముగిసేలోపు మళ్లీ ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వాలు ఏర్పాటు చేసే ది. ఈసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి నిర్ణయం లేకపోవడంతో పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ ఆలూరు గ్రామానికి తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం బాధ్యతలు స్వీకరించారు.

## పెద్దమ్మతల్లి దేవాలయానికి రూ.1,00,116 విరాళం ఇచ్చిన బిల్లా యాదగిరి



**వేలేరు ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):**

వేలేరు మండల కేంద్రంలోని శుక్రవారం రోజున ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ఇట్టి దేవాలయ నిర్మాణానికి రూ. 1,00,116 (ఒక లక్ష నూట పదహారు రూపాయలను విరాళంగా ఇచ్చిన మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ,సభ్యులు, ముదిరాజ్ సంఘం కుల పెద్దలు, ముదిరాజ్ సంఘం యువజన నాయకులు, సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రత్యేక అధికారుల బాధ్యతల స్వీకరణ

### ఇందుర్తి గునుకులపల్లి ప్రత్యేక అధికారులను సన్మానించిన రఘునాథ్ రెడ్డి

**చిగురుమామిడి ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):**



తెలంగాణ రాష్ట్రంలో గ్రామ సర్పంచ్ ల పదవి కాలం ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018, సెక్షన్ 136 (3) కింద గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాలలో ప్రత్యేక అధికారులుగా శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పదవి బాధ్యతలు చేపట్టారు. గురుకుల పల్లె గ్రామంలో ఎంపీడీవో మామిడిపల్లి నరసయ్య ఇందుర్తిలో ఎంపీఓ శ్రావణ్ కుమార్ ప్రత్యేక అధికారులుగా పదవి బాధ్యతలు చేపట్టడంతో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ అందే స్వరూప స్వామి, మాజీ ఉపసర్పంచు తోట సతీష్, గునుకులపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ కూన పోశయ్య, కార్యదర్శులు వెంకటరమణారెడ్డి, శ్రావణ్ కుమార్ లతో కలిసి సీనియర్ జర్నలిస్టు లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామాల వారిగా బాధ్యతలు చేపట్టిన అధికారులు బొమ్మనపల్లి వినయ్ సాయి, అసిస్టెంట్ ఇంజనీర్ (ఆర్ డబ్ల్యు ఎస్) చిగురుమమిడి మామిడిపల్లి నర్సయ్య, ఎంపీడీవో గాగిరెడ్డిపల్లె ఎండి ఖజా మొహియుద్దీన్, సూపరింటెంట్ గునుకులపల్లె మామిడిపల్లి నర్సయ్య, ఎంపీడీవో ఇందుర్తి పి శ్రావణ్ కుమార్, ఎంపీఓ కొండాపూర్ శ్రీధర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ లంబాడిపల్లె పి శ్రావణ్ కుమార్, ఎంపిఓ ముధుమాణిక్యం ఈ నరేందర్, తహసీల్దారు ముల్కనూర్ జమున రాణి, అసిస్టెంట్ రిజిస్టరర్ నవాబుపేట ఎంపిడిఓ నర్సయ్య, ఓగులాపూర్ శ్రీనివాస్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, పీచుపల్లి శ్రీనివాస్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రేకొండ రంజిత్ రెడ్డి, మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్ సీతారాంపూర్ పార్థసారధి, డిప్యూటీ తహసీల్దార్ సుందరగిరి, ఈ. నరేందర్, తహసిల్దార్ ఉల్లంపల్లి రాజశ్రీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లకు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు శాలువాలతో సన్మానించి అభినందించారు.

## మెట్ పల్లి డిగ్రీ కళాశాలలో పుస్తకాలు, బ్యాడ్జీల పంపిణీ

**కోరుట్ల ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):**






జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం "తొలిమెట్టు"పథకం కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లకు, పిల్లల కోసం పథకం అమలుకు సంబంధించిన పుస్తకాలు,బ్యాడ్జీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్థశాస్త్రం సహాయ ఆచార్యులు కే.వేంకయ్య, అంగ్ల సహాయ ఆచార్యులు బిల్ల రాజేందర్,లెక్చరర్లు గట్టయ్య,అంజయ్య,మధుబాబు, గణేష్ లతోపాటు బోధనేతర సిబ్బంది బాబు, లక్ష్మీ నారాయణ,లింగం,భూలక్ష్మి,వాలంటీర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ పిల్లల కోసం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నందుకు వాలంటీర్లను అభినందించారు.పిల్లల కోసం పథకాన్ని సక్రమంగా అమలు చేసి, ఉత్సాహంగా పాల్గొంటున్న కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే. వేంకయ్య ప్రత్యేకంగా అభినందించారు.

prajamantalau daily pages (03-02-24)F_times of varha main (13-2).qxd 2/3/2024 7:01 AM Page 5



# ఎమర్జెన్సీ పోరాటయోధులకు సమరయోధులుగా గుర్తింపు

## త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

జగిత్యాల ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):



ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి ప్రజాస్వామ్య పునరుద్ధరణకు కృషిచేసిన వారిని స్వాతంత్ర యోధులుగా గుర్తింపు కల్పించే విధంగా కృషి చేస్తానని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి అన్నారు. భారత సురక్ష సమితి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి కి పౌర సన్మానం ఏర్పాటు చేశారు. జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ 1975- 77 కాలంలో దేశంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీని విధించిందన్నారు. ప్రతిపక్ష నాయకులను రాత్రికి రాత్రి అరెస్టు చేసి జైల్లోపెట్టారన్నారు. పత్రికలు, మీడియా సంస్థలపై ఉక్కు పాదం మోపి ప్రజాస్వామ్య గొంతు నులిమారని తెలిపారు. ఆ సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎంతోమంది యువకులు, విద్యార్థులు ఉద్యమించారని, కొంతమంది పోలీస్ కాల్పుల్లో కూడా మృతి చెందారన్నారు. ఆనాడు ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న వారు ఆర్థికపరంగా ఆరోగ్య పరంగా ఇబ్బందుల్లో ఉన్నారని అలాంటి వారిని స్వాతంత్ర యోధులుగా గుర్తించి అన్ని రాయితీలు కల్పించే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ పోరాట వీరులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తింపునిచ్చారని తెలిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా లోక నాయక్ జయప్రకాష్ నారాయణ నాయకత్వంలో తాను కూడా విద్యార్థి నాయకుడిగా ఉద్యమంలో పాల్గొన్నానని తెలిపారు. ఉద్యమంలో తనతో పాటు కలిసి పని చేసిన వారు ఈ ప్రాంతంలో అనేకమంది ఉన్నారని తాను గవర్నర్ గా కాకుండా ఒక ఆత్మీయుడిగా ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు వామపక్ష తీవ్రవాదులతో జరిగిన ఘర్షణలో తాను కత్తిపోట్లకు కూడా గురయ్యానని తెలిపారు. జగిత్యాల ప్రాంతంలో రామన్న, గోపన్న, జితేందర్ రెడ్డి, మధుసూదన్ గౌడ్ తదితరులు వామపక్ష తీవ్రవాదుల అరాచకాలను ఎదిరించి వారి చేతుల్లో వీరమరణం పొందారని తెలిపారు. ఎంతోమంది కార్యకర్తల త్యాగాలు, బలిదానాల వల్లే ఈరోజు జాతీయవాదం దేశంలో బలపడిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తనపై నమ్మకంతో గవర్నర్గా అవకాశం కల్పించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కేంద్రానికి రాష్ట్రానికి మధ్య సమన్వయకర్తగా ఉంటానని తెలిపారు. భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో కుల సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు, మహిళ సంఘాలచే పౌర సన్మానాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, కాసిపేట లింగయ్య. భారత సురక్ష సమితి రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సత్య ప్రకాష్, బిజెపి నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి, భూపతి రెడ్డి, అర్జున్ రావు, సంపూర్ణ చారి, కాశీనాథం, సింగం గంగాధర్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ నిర్వాహకులు సమయపాలన పాటించాలి

## మీసేవ జిల్లా మేనేజర్ శశికాంత్

రేగోడు ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):



మీసేవ నిర్వాకులు సమయపాలన పాటించి మీ సేవకు వచ్చే ప్రజలకు మీసేవ ఆధార్ సెంటర్ సేవలను అందించాలని మీసేవ జిల్లా మేనేజర్ శశికాంత్ రేగోడు మీసేవ నిర్వాకులకు సూచించారు. శుక్రవారం రేగోడు లోని మీసేవ ఆధార్ సెంటర్ ను మీసేవ జిల్లా మేనేజర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ శశికాంత్ మాట్లాడుతూ మీసేవ ఆధార్ సెంటర్లకు వచ్చే వారికి సమయ పాలనతో సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి మేనేజర్ రాజు, రేగోడు అధర్ సెంటర్ మీ సేవ నిర్వాహకులు సంతోష్, గోవింద్ జైన్ పాల్గొన్నారు.

# స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఖాజామొయినుద్దీన్

చిగురుమామిడి ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):



గాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా మండల పరిషత్ సూపరింటెంట్ ఖాజా మొయినుద్దీన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు వీరిని నిన్నటి తో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యుల పదవీ కాలం ముగియడంతో నూతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ పాలన జరగడం కోసం ప్రత్యేక అధికారుల నియామకం చేపట్టడంతో మా గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన ఖాజామొయినుద్దీన్ ను తాజా మాజీ సర్పంచ్ సన్నిల వెంకటేశ్ ఉప సర్పంచ్ అన్నాడి మల్లిఖార్జున్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ మంద శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి సూర్య ప్రకాష్ ఘనంగా స్వాగతం పలికారు తదుపరి వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్నిల వెంకటేశ్, అన్నాడి మల్లిఖార్జున్ రెడ్డి, మంద శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, గ్రామస్తులు మంద ముత్తయ్య, కలువల సంపత్ రెడ్డి, సతీష్ యాదవ్, శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది సాంబయ్య, రాజేష్, సమ్మయ్య, ఎల్లయ్య, సారవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యుత్ ఉద్యోగులను సత్కరించిన 1104 విద్యుత్ యూనియన్ సభ్యులు

జగిత్యాల ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):



75 వ స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించుకుని, ఉత్తమ విద్యుత్ ఉద్యోగులుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు పొందిన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ కు చెందిన పుల్లెల పుల్లెల రాజేందర్ సీనియర్ అసిస్టెంట్ తుమ్మనపల్లి గంగాధర్ ఆర్టిజన్ గ్రేడ్ ఫోర్త్ గారలను శుక్రవారం స్థానిక జిల్లా కేంద్రం నందు 1104 యూనియన్ జగిత్యాల డివిజన్ కార్మికులచే ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చేరాలు, కార్యదర్శి దేవరాజు, సలహా దారు రమేష్ జగిత్యాల డివిజన్ అధ్యక్షులు రవిశంకర్ రావు, కార్యదర్శి రమణ, ఇంకా గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రావు, ఆబిద్ ఖాన్, శ్రీకాంత్, నాగరాజు తోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి దత్తాత్రేయ శర్మ

## పుష్య బహుళ సప్తమి శర్మ వర్ధంతి



కాకెర్ల దత్తాత్రేయ శర్మ...హంపీ పీఠ ఆస్థాన పౌరాణికుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి. బాల్యం నుండే సంస్కృత, తెలుగు భాషాధ్యయనం చేసి, ప్రభుత్వ పాఠశాలలలో భాషా పండితునిగా పలుచోట్ల వృత్తి నిర్వహణ చేసి విశ్రాంతులైనారు. ఐదు దశాబ్దాలుగా పలుచోట్ల నారదుడు, యయాతి, అంగదుడు, ఆంజనేయుడు, నక్షత్రకుడు, గయుడు, కౌశికుడు, శ్రీహరి, భవానీ శంకరుడు, స్థానాపతి, జక్కన్న, ధృతరాష్ట్రుడు, బాలనాగమ్మ మాంత్రికునిగా చారిత్రక, జానపద, పౌరాణిక రంగస్థల నటునిగా, దర్శకత్వ, సంగీత దర్శక బాధ్యతలు నిర్వహించి, పలు సన్మానాలు పొందారు. సుప్రసిద్ధ జ్యోతిష్కులుగా, వేదవిదులుగా రాష్ట్ర ప్రభుత్వ సన్మానం పొందారు. హంపీ పీఠాధిపతిచే సత్కారమంది, పీఠ ఆస్థాన పౌరాణికునిగా కొనసాగారు. క్యాసియో, హార్మోనియం పిల్లనగ్రోవి వాయించడంలో అందెవేసిన చేయిగా ప్రసిద్ధులు. నాడీ జ్యోతిషం, వైద్య సేవలు గావించారు. పలు విగ్రహ ప్రతిష్ఠలు చేయించడంలో దిట్టగా, శాస్త్రీయ సంగీత విద్వాంసునిగా, తంజావూర్ భవానీ ఉపాసకునిగా సేవలందించారు. ఏటా ధర్మపురి దేవస్థానంలో నిర్వహించే త్యాగరాజ ఆరాధనోత్సవాలలో త్యాగరాజు వేషధారియై, ఉంఛవృత్తిని లాంఛనంగా నిర్వహిస్తూ, పలు ప్రదేశాలలో హరికథకులుగా లబ్దప్రతిష్ఠులైనారు. ఇటీవల నిర్వహించిన ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ నాట్యమండలి అశీతి (80 ఏళ్లు) ఉత్సవాలలో సభాధ్యక్షులుగా, ప్రయోక్తగా వ్యవహరించి, కార్యక్రమాలను నడిపించారు. తన ఇరువురు కుమారులు, కూతురుకు తర్ఫీదు ఇచ్చి, పలు నాటకాలలో రాణింప చేశారు. 2017 నవంబర్ 30న చివరిసారిగా గుండి రాజర్షి స్మారకంగా సన్మానం పొంది, పురాణ ప్రవచనం చేశారు. 2018 జనవరి 8, పుష్య బహుళ సప్తమి నాడు ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు.

# శ్రీపాద స్మారక ఐదు మండలాల స్థాయి జీపీల్-1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన శ్రీను బాబు

మహాదేవపూర్ ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శ్రీపాద స్మారక ఐదు మండలాల స్థాయి జీపీల్ -1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని తండ్రి శ్రీ పాద రావు చిత్రపటానికి నివాళులు అర్పించి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి శ్రీను బాబు మాట్లాడుతూ... యువత కేవలం చదువులోనే కాకుండా క్రీడారంగంలో రాణించాలని అలాగే యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడారంగంలో ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఈఓ జగిత్యాల జిల్లా అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్ర వారం డిఏఓ సురేష్ కుమార్, టీఎన్ జి ఓ అధ్యక్షుడు భోగ శశిధర్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి, మిర్యాల నాగేందర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ యాస్మీన్ బాషా చేతుల మీదుగా టీఎన్ జిఓ అనుబంధ సంఘం ఏఈఓ జగిత్యాల జిల్లా అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఈఓ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ నాయక్ ప్రధాన కార్యదర్శి అయ్యోరి వినోద్, ట్రెజరర్ ఎస్. భూమేశ్వర్ ఇతర అసోసియేషన్ నాయకులు మరియు యం.డి. వకీల్, ట్రెసా అధ్యక్షులు, టిఎన్జిఓ నాయకులు రవీందర్, రాజేందర్, భువనేశ్వర్, మహమూద్, సురేందర్, శ్రావణి, ఇంద్రజ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జగిత్యాలకు చేరిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మార్కండేయ దేవాలయంలో పూజలు

జగిత్యాల ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):



భారత్ సురక్ష సమితి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డికి జిల్లా కేంద్రంలో పౌర సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు జగిత్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్న గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ముందుగా జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయానికి చేరుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా పద్మశాలి సేవా సంఘం కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి ఆలయ అర్చకులు వేద పండితులు మంగళ విశ్వాసం అందించగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట భారత్ సురక్ష సమితి కార్యక్రమంలో ఎసిఎస్ రాజుతో పాటు సమితి సభ్యులు మరియు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బిజెపి స్థానిక నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి, మ్యాన మహేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యానగర్ రామాలయం చేరుకొని అక్కడ జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భారత్ సురక్ష సమితి కార్యక్రమం నిర్వాహకులు ఎసిఎస్ రాజు ఇంటికి చేరుకొని భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సదరన్ క్యాంప్ బుకింగ్‌లో అక్రమాలు అరికట్టాలి

మహాదేవపూర్ ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):



సదరం క్యాంపు బుకింగ్ స్లాట్స్ నిర్వహణలో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సదరం క్యాంప్ నిర్వహణకు గురువారం సాయంత్రం జిల్లా పౌర సంబంధాల అధికారి ద్వారా పత్రికలకు ప్రకటనల కోసం ప్రెస్ నోట్ ని విడుదల చేయగా అదే అదనుగా దళారులు రంగ ప్రవేశం చేసి అధికారులతో కుమ్మకై రాత్రికి రాత్రే అనర్హుతలతో బేర సారాలు కొనసాగించి స్లాట్స్ బుక్ చేసుకున్నారు తెల్లవారి అర్హులైన వికలాంగులు ఉదయం స్లాట్స్ బుక్ చేసుకొనుటకు మీసేవ కేంద్రాలకు వెళ్లినప్పటికీ మీసేవ కేంద్రాల్లో అన్ని స్లాట్స్ బుకింగ్ అయ్యాయాన్ని చెప్పడంతో వికలాంగులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. శారీరక చెవికి మూగ కంటి చూపు మానసిక అంగవైకల్యం కలిగిన వికలాంగుల కోసం ప్రతి కేటగిరిలో కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి 25 రెన్యువల్ చేసుకునే వారికి కేవలం 25 మందికి మాత్రమే అవకాశం కల్పించడంతో స్లాట్స్ బుక్ అయిపోవడంతో అంగవైకల్యం కలిగిన వికలాంగులు తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సదరం క్యాంపులు నిర్వహించడంతోపాటు స్లాట్ ల బుకింగ్ సంఖ్యను పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# అయోధ్య రాముడికి కానుకల వెల్లువ

## వెండి చీపురు బహుకరించిన భక్తబృందం

**అయోధ్య:** బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ అనంతరం ఆలయానికి కానుకలు వెలువెత్తుతున్నాయి. తాజాగా ఓ భక్త బృందం వెండి చీపురును కానుకగా ఇచ్చింది. గర్భగుడిని శుభ్రపరిచేందుకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు అఖిల్ భారతీయ మాంగ్ సమాజ్'కు చెందిన రామభక్తులు 1.75 కిలోల వెండి చీపురును కానుకగా అందజేశారు.అయోధ్య రామ మందిర ప్రతిష్ఠాపన తర్వాత, రాముడి దర్శనం కోసం భక్తులు నిరంతరం వేల సంఖ్యలో ఆలయానికి చేరుకుంటున్నారు. రోజకు 3, 4 లక్షల మంది భక్తులు అయోధ్యకు చేరుకుని రాముల వారిని దర్శించుకుంటున్నారని ఆలయ అధికారులు చెబుతున్నారు. మరికొందరు భక్తులు రామాలయానికి చేరుకుని కానుకలు సమర్పించి భావోద్వేగానికి గురవుతున్నారు. భక్త సమాఖ్య రామమందిరానికి వెండి చీపురుని కానుకగా ఇచ్చారు. అఖిల్ భారతీయ మాంగ్ సమాజ్ సభ్యులు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు 1.75 కిలోల బరువున్న వెండి చీపురును బహుకరించారు. చీపురు పైభాగంలో లక్ష్మీదేవి ఉంటుంది. ఈ చీపురు తయారు చేయడానికి 11 రోజులు పట్టిందని చెప్పారు. రామాలయానికి వచ్చిన భక్తులు ఈ చీపురుతో గర్భగుడిని శుభ్రం చేయాలని కోరారు. వెండి చీపురుతో అయోధ్యకు చేరుకున్న భక్తులు జనవరి 22 ప్రారంభోత్సవ వేడుక రోజు రద్దీని తట్టుకోవడం కష్టమని ఆ తరువాతి రోజుల్లో స్వామి వారికి బహుకరించారు. చీపురు లక్ష్మీదేవి స్వరూపమని, అందుకే అఖిల భారతీయ మాంగ్ సమాజ్ వెండి చీపురును శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు బహూకరించిందన్నారు. చీపురు చుట్టూ అందమైన చెక్కడాలు ఉన్నాయి, చీపురులో 108 వెండి కడ్డీలు అమర్చారు. ఆలయాన్ని శుభ్రంచేసేందుకు వీలుగా రూపొందించారు. కాగా దీని బరువు 1.751 కిలోలు అని తయారు చేయించిన వారు వివరించారు.. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

# పదేళ్లయినా హోదాలేదు..ప్యాకేజీ రాలేదు

## విభజన హామీలను నెరవేర్చడంలో విఫలం

## ఢిల్లీ ఎపి భవన్ వద్ద షర్మిల ధర్నా

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీల అమలులో కేంద్రం పూర్తిగా విఫలం అయ్యిందని వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రత్యేకహోదా కోరుతూ ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో దీక్ష చేపట్టారు. ఏపీ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో కలిసి దీక్ష చేశారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడారు. 'ఏపీకి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా కొనసాగిస్తామన్నారు. తిరుపతిలో జరిగిన సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ మాట చెప్పారు. విభజన చట్టంలోని హామీలను ఎందుకు ఇప్పటికీ నెరవేర్చలేదు' అని ప్రశ్నించారు. 'దుగరాజపట్నం పోర్టు నిర్మిస్తామన్నారు. సీమాంధ్రను స్వర్ణాంధ్ర చేస్తామని ప్రధాని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రజలకు మాటిచ్చారు. ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని కాంగ్రెస్ పార్టీ, ఏపీ ప్రజల తరఫున నేను అడుగుతున్నా. ఇవాళ రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది. కేవలం ఓటు బ్యాంకు కోసం ఏవేవో మాయమాటలు చెప్పి.. వాటిలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. చివరకు విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తూ మరోసారి ఏపీ ప్రజలకు ద్రోహం చేయాలని చూస్తున్నారు' అని షర్మిల విమర్శించారు. 'ఏపీలో.. భాజపా ఒక్క ఎంపీ, ఒక్క ఎమ్మెల్యే స్థానంలో గెలవలేదు. అయినా ఆ పార్టీయే రాష్ట్రంలో రాజ్యమేలుతోంది. సీఎం జగన్ భాజపాకు గులాంగిరి చేస్తున్నారు. ఏపీ ప్రజలను మోదీకి బానిసలుగా చేసే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పితే ద్రోహం చేసిన వారు అవుతారు.

# ఫస్ట్ టైం పురుషులకు మాత్రమే బస్సు

పురుషులను గౌరవిద్దాం. వారిని కేటాయించిన సీట్లలో వారిని కూర్చోనిద్దాం. టి.ఎస్ ఆర్.టి. సి సంస్థ అభివృద్ధికి తోడ్పడుదాం.



prajamantalau daily pages (03-02-24)F_times of varha main (13-2).qxd 2/3/2024 7:01 AM Page 6



# కాంగ్రెస్ కనీసం 40 సీట్లు గెలుస్తుందా.?



## మీకు దమ్ముంటే వారణాసిలో బీజేపీని ఓడించండి

### కాంగ్రెస్ కు బెంగాల్ సీఎం, టీఎంసీ చీఫ్ మమతా సవాల్

**న్యూఢిల్లీ:** బీజేపీని గద్దె దించాలని, ప్రధాని నరేంద్రమోడీకి అధికారాన్ని దూరం చేయాలని ప్రతిపక్షాలు అన్నీ కలిసి 'ఇండియా కూటమి'ని ఏర్పాటు చేశాయి. అయితే, ఇటీవల కాలంలో కూటమిలో విభేధాలు తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కూటమి ఏర్పాట్లలో ముఖ్య భూమిక పోషించిన బీహార్ సీఎం నితీష్ కుమార్ మరోసారి ఎన్డీయే కూటమితో జతకట్టారు. ఇక బెంగాల్ సీఎం, టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ, ఆప్ పార్టీలు కాంగ్రెస్‌తో సీట్లను పంచుకోమని తెగేసి చెప్పాయి. ఇదిలా ఉంటే, తాజాగా బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు విభేధాల తర్వాత ఆమె ఆ పార్టీపై మరింత ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 40 సీట్లు అయినా గెలుచుకుంటుందా అనే సందేహాన్ని వ్యక్తం చేశారు. బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో బెనర్జీ మాట్లాడుతూ..” కాంగ్రెస్ 300 సీట్లలో 40 సీట్లు గెలుస్తారో లేదో నాకు తెలియదు. ఎందుకు అంత అహంకారం.? మీరు బెంగాల్ వచ్చారు. మనం ఇండియా కూటమిలో ఉన్నాము, కనీసం నాకు చెప్పంది. మీకు దమ్ముంటే వారణాసిలో బీజేపీని ఓడించండి. మీరు గతంలో గెలిచిన చోట్ల ఓడిపోతారు.” అని అన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో ఒక్క స్థానం లేదు, రాజస్థాన్‌లో మీరు గెలవలేదు, వెళ్లి ఆ సీట్లు గెలవండి, మీకు ఎంత ధైర్యం ఉందో చూస్తాను, వారణాసి, అలహాబాద్‌లో గెలవాలని, మీకు ఎంత ధైర్యం ఉందో చూస్తాను అని ఆమె సవాల్ విసిరారు. మరోవైపు లోక్‌సభ ఎన్నికలు దగ్గర వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రాజకీయం తీవ్ర కలకలం రేపుతుంది. ఇప్పటికే జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్ కాగా, బీహార్‌లో మహాకూటమి ప్రభుత్వం పోయి ఇప్పుడు అక్కడ ఎన్డీయే ప్రభుత్వం వచ్చింది. ఇక, ఢిల్లీలోనూ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఈడీ మధ్య వార్ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతోంది. అలాగే, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పుడు కోల్‌కతాలో నిరసన చేస్తారు.రాష్ట్ర బకాయిలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసినందుకు నిరసనగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిరసన చేపట్టనున్నారు. ముఖ్యంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద కేంద్రం బకాయిలను నిలుపుదల చేసింది. దీంతో కేంద్ర సర్కార్ కు వ్యతిరేకంగా ఇవాళ మమతా బెనర్జీ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాట్లాడుతూ.. రెడ్ రోడ్ ప్రాంతంలోని మైదానంలో మధ్యాహ్నం 1 గంటలకు నిరసన ప్రారంభమవుతుంది అని చెప్పుకొచ్చారు. మా పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ఈ నిరసనకు నాయకత్వం వహిస్తారు.. అలాగే, ఇతర పార్టీ సీనియర్ నేతలు కూడా హాజరుకానున్నారు అని వెల్లడించారు. అయితే, అంతకుముందు తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎంఎన్ఆర్ఈజీఏ కార్యకర్తల బృందంతో కలిసి న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర నిరసన ప్రదర్శన చేశారు. గత ఏడాది మార్చిలో మమతా బెనర్జీ నేతృత్వంలో ఇదే విధంగా రెండు రోజుల ధర్నా నిర్వహించారు. ఇక, పశ్చిమ బెంగాల్ లో బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 5 నుంచి ప్రారంభమవుతాయి.. అప్పటి వరకు ఈ నిరసన కొనసాగే అవకాశం ఉందని టీఎంసీ నేతలు తెలిపారు.

## అమెరికాలో తెలుగు విద్యార్థి అనుమానాస్పద మృతి

**న్యూఢిల్లీ:**అమెరికాలో మరో భారతీయ విద్యార్థి శ్రేయాస్ రెడ్డి బెనిగర్ మరణం సంచలనం రేపుతోంది. అతని మరణానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోంది.హైదరాబాద్ కు చెందిన శ్రేయాస్ రెడ్డి బెనిగర్ ఒహియోలోని లిండర్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో విద్యార్థిగా ఉన్నాడు. శ్రేయాస్ తల్లిదండ్రులు హైదరాబాద్‌లో ఉంటున్నారు. కాగా గురువారం శ్రేయాస్ రెడ్డి దురదృష్టవశాత్తూ మరణించినట్లు అక్కడి అధికారులు ప్రకటించారు. కానీ మరణానికి గల కారణాలు మాత్రం తెలియలేదు. ఈ ఘటనపై న్యూయార్క్‌లోని ఇండియన్ మిషన్ విచారం వ్యక్తం చేసింది. శ్రేయాస్ మరణానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని వెల్లడించింది. 'ఓహియోలో భారతీయ సంతతికి చెందిన విద్యార్థి శ్రేయాస్ రెడ్డి బెనిగర్ దురదృష్టవశాత్తూ మరణించడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. పోలీసు విచారణ కొనసాగుతోంది. అతని మరణంపై ఎటువంటి అనుమానాలు లేవు. అతని కుటుంబం కాన్సులేట్‌తో టచ్‌లో ఉంది.' అని న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ ట్విట్టర్‌లో పోస్టు పెట్టింది. అయితే ఇలా ఈ ఏడాదిలో నలుగురు భారతీయ విద్యార్థులు చనిపోయారు. ఈ వారంలోనే ఇది మూడవ ఘటనగా తెలుస్తోంది.ఈ వారం ప్రారంభంలో షర్ద్యూ యూనివర్సిటీ విద్యార్థి నీల్ ఆచార్య శవమై కనిపించాడు. ఆచార్య అదృశ్యమైనట్లు అతని తల్లి కంప్లైంట్ చేసిన కొన్ని గంటలకు యూనివర్సిటీ క్యాంపెస్‌లో అతని మృతదేహం గుర్తించారు. మరో కేసులో హర్యానాలోని పంచకుల నివాసి అయిన వివేక్ సైనీని జనవరి 16న జార్జియా లిథోనియాలో నిరాశ్రయుడైన వ్యక్తి కొట్టి చంపాడు. మరో భారతీయ విద్యార్థి అకుల్ ధావన్ జనవరిలో యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్ అర్బానా-ఛాంపెయిన్ వెలుపల శవమై కనిపించాడు. యూఎస్ లో 3 లక్షల మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. కోవిడ్ తర్వాత 2 లక్షల మంది విద్యార్థులకు %ఖా% వీసాలు జారీ చేయబడ్డాయి. మానసిక ఒత్తిడి, ఒంటరితనం, డ్రగ్స్ వంటివి ప్రాణాంతకంగా మారుతున్నాయని నిపుణులు అంటున్నారు.

## నాసిక్‌లోని ఓ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం

### పెద్ద ఎత్తున ఎగిసిపడ్డ మంటలు

**నాసిక్** : మహారాష్ట్రలోని నాసిక్‌లో ఓ ప్రైవేటు ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో కార్మికులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. ముసల్గావ్ సిన్నార్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఉన్న ఆదిమా ఆర్గానిక్స్ ఫ్యాక్టరీలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో మొత్తం 12 మంది ఉద్యోగులు పనిలో ఉన్నారు. అదృష్టవశాత్తు ఫ్యాక్టరీలోని కార్మికులకు ఎటువంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడడంతో ఐదు ఫైరింజన్లు మంటలను అదుపు చేస్తున్నాయి. మంటలు ఎగిసిపడడంతో పెద్ద ఎత్తున పేలుళ్లు జరిగినట్లు సమాచారం. దీంతో సమీప ప్రాంత ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. సంఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**హైదరాబాద్:** ప్రియుడితో కలిసి భర్తను హత మార్చింది భార్య. హైదరాబాద్ లోని జవహర్ నగర్ లో గత కొంతకాలంగా భర్త స్వామి, భార్య కావ్య నివాసముంటున్నారు. ఈ క్రమంలోనే ఓ కారు డ్రైవర్ తో అక్రమసంబంధం పెట్టుకున్న కావ్య.. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని.. భర్తను కిరాతకంగా చంపింది. పథకం ప్రకారం భర్తను ప్రియుడితో కలిసి కిడ్నాప్ చేసి నిజామబాద్ లో చంపింది భార్య. అనంతరం భర్త మృతదేహంను జవహర్ నగర్ తీసుకువచ్చి అటవీ ప్రాంతంలో కాల్చివేశారు.గత కొంతకాలం నుంచి లావిష్ లైఫ్ కు అలవాటు పడ్డ కావ్య.. కారు డ్రైవర్ ప్రణయ్ తో అక్రమసంబంధం పెట్టుకుంది. అంతేకాకుండా.. లోన్ యాప్ ద్వారా రూ.8 లక్షలు తీసుకొని ప్రియుడుకి ఇచ్చింది. అయితే.. ప్రియుడితో కలిసి చెట్టపట్టాలు వేసుకొని తిరుగుతున్న భార్యను చూసి భర్త స్వామి వార్నింగ్ ఇచ్చాడు. అయితే.. వారు అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను చంపేందుకు ప్లాన్ చేసుకున్నారు.పథకం ప్రకారమే భర్తను ప్రియుడితోపాటు నిజామాబాద్ కు పంపించింది భార్య కావ్య. అయితే కారులో ప్రయాణిస్తుండగా.. భర్త స్వామి నిద్రపోతున్న సమయంలో ప్రియుడు కత్తితో పొడిచి చంపాడు. అనంతరం మృతదేహాన్ని కారు డిక్కీలో పెట్టుకొని ఒకరోజు పాటు తిరిగాడు ప్రియుడు. ఆ తర్వాత.. స్వామి మృతదేహాన్ని జవహర్ నగర్ దగ్గరకు తీసుకువచ్చి కాల్చివేశాడు. కాగా.. వారం రోజుల క్రితం గుర్తుతెలియని మృతదేహంను పోలీసులు రికవరీ చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఢిల్లీలో బీజేపీ- ఆప్ పార్టీల ధర్నాలు..

### రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్

**న్యూఢిల్లీ:**దేశ రాజధాని ఢిల్లీలో ఒక వైపు అధికార పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ, మరో వైపు బీజేపీ శ్రేణులు ఆందోళనలు చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ బీజేపీ ప్రధాన కార్యాలయం వెలుపల ఆప్ నిరసన తెలుపుతుంది. అదే సమయంలో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా ఆప్ ప్రధాన కార్యాలయం దగ్గర భారతీయ జనతా పార్టీ శ్రేణులు నిరసన తెలియజేస్తున్నారు. రెండు పార్టీల ప్రధాన కార్యాలయం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లో ఉంది. ఈ రెండు పార్టీ ఆఫీసుల దగ్గర పటిష్ట ఏర్పాట్లు చేశామని పోలీసు అధికారులు తెలిపారు.దీంతో ఢిల్లీలో ఆప్, బీజేపీల ప్రదర్శన కారణంగా సెంట్రల్ ఢిల్లీతో పాటు రాజధానిలోని పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈ నిరసనలను దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ పోలీసులు బారికేడ్లు వేసి పలు రహదారులను మూసి వేశారు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. డీఎన్‌డిలో కూడా భారీ ట్రాఫిక్ జామ్ కావడంతో రింగురోడ్డుపై వాహనాలు బారులు తీరుతున్నాయి. ఇక, రింగ్ రోడ్డులో రెండు చోట్ల పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసినట్లు ట్రాఫిక్ సౌత్ వెస్ట్ ఏసీపీ తెలిపారు. ట్రాఫిక్ కు నియంత్రించేందుకు తగిన భద్రతా ఏర్పాట్లు చేశామని పోలీసులు తెలిపారు. ఇప్పటికే అదనపు సిబ్బందిని నియమించారు.అయితే, మంగళవారం నాడు చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. ఈ విజయంతో ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీలకు గట్టి షాక్ తగిలింది. దీంతో కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా, ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత రాంవీర్ సింగ్ బిధూరి తదితరులు నిరసన తెలియజేస్తున్నారు.

## ఎన్నికల బరిలో బండ్ల గణేశ్..!

### మల్కాజ్ గిరి ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తు..



**హైదరాబాద్:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సినీ నిర్మాత బండ్ల గణేష్ సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేయాలని భావిస్తున్నారు. మల్కాజిగిరి టిక్కెట్ కోసం బండ్ల గణేశ్ దరఖాస్తు చేసుకున్నారు. అయితే మల్కాజిగిరి స్థానం కోసం మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ కూడా దరఖాస్తు చేసుకున్నారు.అలాగే కాంగ్రెస్ నుంచి చాలామంది ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని ఖమ్మం నుంచి పోటీ చేయాలని యోచనలో ఉన్నారు. ఆమె తరఫున అనుచరులు గాంధీ భవన్‌లో ఎంపీ టిక్కెట్ కు దరఖాస్తు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ అదే స్థానాన్ని ఆశిస్తున్నారు. ఖమ్మం ఎంపీ సీటు కోసం వీహెచ్ దరఖాస్తు చేశారు. భువనగిరి ఎంపీ స్థానానికి పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి దరఖాస్తు చేశారు. పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్, కె.నగేశ్ కూడా ఎంపీ టిక్కెట్ల కోసం దరఖాస్తు చేశారు. నాగర్ కర్నూల్ స్థానాన్ని మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆశిస్తున్నారు. నిజామాబాద్ ఎంపీ సీటు కోసం మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, వరంగల్ టిక్కెట్ కోసం న్యాయవాది చల్లూరి మధు దరఖాస్తు చేసుకున్నారు.

## మాల్దీవులకు మరో దెబ్బ

### 22 శాతం సాయాన్ని తగ్గించిన భారత్

**న్యూఢిల్లీ:** మాల్దీవులు, ఇండియా మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. కొత్తగా ఎన్నికైన ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జూ భారతదేశానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, ప్రో చైనా వైఖరని కనబరుస్తున్నాడు. నిజానికి ఎన్నికైనా ఏ అధ్యక్షుడైనా మొదటగా భారతదేశంలో పర్యటిస్తారు. అయితే, ముయిజ్జూ మాత్రం చైనా పర్యటనకు వెళ్లాడు. భారత ప్రధాని మోడీ లక్షద్వీప్ సందర్శించడంతో ఒక్కసారిగా అక్కడి మంత్రులు ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వివాదం మరింత పెద్దదైంది. ముగ్గురు మంత్రులను ప్రభుత్వం నుంచి సస్పెండ్ చేసినప్పటికీ.. భారత్ ప్రజలు “బాయ్‌కాట్ మాల్దీవ్స్” అంటూ ఆ దేశాన్ని బహిష్కరించారు. గతంలో మాల్దీవులను సందర్శించే టూరిస్టుల్లో మొదటిస్థానంలో ఉండే భారత్, ఇప్పుడు 5వ స్థానానికి పడిపోయింది. దీంతో మాల్దీవులు పీకల్లోతు కష్టాల్లో ఉంది.ఇదిలా ఉంటే మాల్దీవ్స్‌కి ఇండియా మరో షాక్ ఇచ్చింది. గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి మాల్దీవులకు 22 శాతం సాయాన్ని తగ్గించాలని భారత్ ప్రతిపాదించింది. మాల్దీవుల అభివృద్ధికి రూ.600 కోట్లను మాత్రమే కేటాయించారు. 2023-24లో మాల్దీవులకు సహాయంగా రూ.770.90 కోట్లు అందించారు. వాస్తవానికి, 2023 బడ్జెట్‌లో మాల్దీవుల కోసం ప్రభుత్వం మొదట రూ.400 కోట్లు కేటాయించింది. తర్వాత దానిని రూ.770.90 కోట్లకు సవరించింది. భారత్ ఆ దేశానికి రక్షణ, విద్య, ఆరోగ్య సంరక్షణ, మౌళిక సదుపాయాల వంటి రంగాల్లో సాయం చేస్తోంది. ఒక్క మాల్దీవులకు కాదు, భారత్ విదేశాలకు అందిస్తున్న సాయాన్ని ఈ సారి తగ్గించింది. భారతదేశం 2024-25 కోసం విదేశీ దేశాలకు సహాయంగా రూ. 4883.56 కోట్లు కేటాయించింది, ఇది 2023-24లో బడ్జెట్ చేసిన 5426.78 కోట్ల నుండి తగ్గింది. భూటాన్, నేపాల్ దేశాలకు గ్రాంట్లను పెంచింది. భూటాన్‌కు అభివృద్ధి సహాయం కోసం రూ.2068.56 కోట్లు కేటాయించగా, నేపాల్‌కు రూ.700 కోట్లు కేటాయించారు. కేటాయింపులు తగ్గించబడిన ఇతర దేశాలలో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ మరియు లాటిన్ అమెరికా దేశాలు ఉన్నాయి. మరోవైపు శ్రీలంక, ఆఫ్రికా దేశాలు, మారిషస్, సీషెల్స్‌లకు బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి.

## చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ రిగ్గింగ్ చేసి గెలుపొందింది

### అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఏ స్థాయికైనా వెళ్లొచ్చు

### ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ:** చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు అన్యాయమని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఆరోపిస్తోంది. దీంతో ఈ రెండు పార్టీల మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఆప్ నిరసనకు పిలుపునిచ్చింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ రిగ్గింగ్ చేసి గెలుపొందిందని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఏ స్థాయికైనా వెళ్లొచ్చని ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఈ రోజు కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు.బీజేపీ వైఖరికి నిరసనగా ఢిల్లీలో బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయానికి ముందు ఆప్ ప్రదర్శన నిర్వహించింది. పోలీసులు భారీగా మోహరించి ఆప్ కార్యకర్తల్ని అడ్డుకున్నారు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ ఓట్లను దొంగలించిందని కేజ్రీవాల్ ఆరోపించారు. మేయర్, సీనియర్ డిప్యూటీ మేయర్ మరియు డిప్యూటీ మేయర్ పదవులకు మంగళవారం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్-ఆప్ కూటమిని ఓడించి అన్నింటిని గెలుచుకుంది. గత కొన్నేళ్లుగా బీజేపీ రిగ్గించ్ చేస్తుందనే ఆరోపణలు వస్తున్నాయి, ఈవీఎం ట్యాంపరింగ్, ఓటర్ల జాబితా నుంచి ఓట్లను తొలగించడం వంటివి చేస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయని, అయితే వాటికి ఆధారాలు కనుగొనబడలేదని, కానీ చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని కేజ్రీవాల్ అన్నారు. మేయర్ ఎన్నికల్లోనే ఇలాంటి అవకతవకలకు పాల్పడిగే, పార్లమెంట్ ఎన్నికల్లో పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని కాపాడాలని ఆయన కోరారు.

## పేపర్ లీకేజీపై కేంద్రం కొత్త చట్టం

### ఫిబ్రవరి 5 పార్లమెంట్ ముందుకు బిల్లు

**న్యూఢిల్లీ:** పేపర్ లీకేజీల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సోమవారం (ఫిబ్రవరి 5వ తేదీ) నాడు లోక్‌సభలో జాతీయ పబ్లిక్ ఎగ్జామినేషన్ బిల్లును ప్రవేశ పెట్టబోతుంది. ఈ ప్రతిపాదిత చట్టం.. సెంట్రల్ ఏజెన్సీ పోటీ పరీక్షలు, విశ్వవిద్యాలయ పరీక్షలతో సహా వివిధ పరీక్షల సమయంలో సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంది. దోషులుగా తేలిన వారికి రూ.3 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు జరిమానాతో పాటు 10 ఏళ్ల వరకు జైలు శిక్షతో కూడిన జరిమానాలు అన్ని బిల్లులో ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదిత చట్టంలోని నిబంధనల ప్రకారం ఉన్నత స్థాయి జాతీయ సాంకేతిక కమిటీని ఏర్పాటు చేయాలని మోడీ సర్కార్ యోచిస్తోంది.అయితే, రాజస్థాన్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్ష, హర్యానాలో గ్రూప్-డీ పోస్టులకు కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీఈటీ), గుజరాత్‌లో జూనియర్ క్లర్క్‌ల రిక్రూట్‌మెంట్ పరీక్ష, బీహార్‌లో కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్ష, తెలగాణలో గ్రూప్- 1 పరీక్ష (టీఎస్పీఎస్సీ) గత ఏడాది ప్రశ్నాపత్రాలు లీక్ కావడంతో పరీక్షలను రద్దు చేశారు. ఇక, బడ్జెట్ సమావేశాలలోనే పార్లమెంట్ లో ఈ బిల్లును ప్రవేశ పెట్టనున్నారు. ఈ పబ్లిక్ ఎగ్జామినేషన్ బిల్లు చట్టాన్ని రూపొందించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం పార్లమెంట్ లో ప్రస్తావించారు.

## విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మిద్దాం

### ఐపీఎస్ ఆఫీసర్ల గెట్ టు గెదర్ కార్యక్రమంలో సిఎం రేవంత్

**హైదరాబాద్:** విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మిద్దామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఐపీఎస్? ఆఫీసర్ల గెట్ టు గెదర్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్థికంగా, సామాజికంగా విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మించాల్సిన అవసరం ఉందని, ఇందులో పోలీసులు కీలక పాత్ర పోషించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పోలీసులపై ప్రభుత్వ పెత్తనం ఉండబోదన్నారని అన్నారు. తాము పాలకులం కాబట్టి, పోలీసులను సబ్‌ఆర్డినేట్లుగా చూసే పద్ధతి తమ ప్రభుత్వంలో ఉండదన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన ఓ అవకాశంగా మాత్రమే ఈ అధికారాన్ని తాము భావిస్తున్నామని, ప్రజలకు సేవ చేయడంలో అందరినీ కలుపుకుపోతామని సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పునర్ నిర్మాణంలో పోలీసులు ఇచ్చే సలహాలు, సూచనలను వినమ్రంగా స్వీకరిస్తామని సీఎం అన్నారు.గత పదేండ్ల కాలంలో రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతిన్నదని, ఈ పరిస్థితి నుంచి తెలంగాణను బయటపడేయాల్సిన సమయం వచ్చిందని సీఎం అన్నారు. ఈ పనిలో పోలీస్ ఆఫీసర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. రాష్ట్రంలో డ్రగ్స్ క్రయ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని, హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేయాలని వారికి సూచించారు. యువతీ, యువకులను డ్రగ్స్ వ్యసనం నుంచి బయటపడేయాలన్నారు. రోజురోజుకు సైబర్ క్రైమ్స్ అతిపెద్ద ముప్పుగా పరిణమించాయని, వాటిని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఆఫీసర్లకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం అందుబాటులో ఉన్న ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని, అభివృద్ధి చెందిన దేశాల్లో అనుసరిస్తున్న పద్ధతులపై అధ్యయనం చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కష్టపడుతున్నారని సీఎం అభినందించారు. పోలీసుల సమస్యలు తెలుసుకోవడానికి, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.

## ఫాస్టాగ్ కెవైసి నెలాఖరు వరకు పొడిగింపు

**న్యూఢిల్లీ:** ఈ - కేవైసీ పూర్తి చేసేందుకు గడువును మరో నెల రోజులు పొడిగిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఔఊంఎ) నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 29 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు అనుమతిస్తున్నట్లు తెలిపింది. గడువు తేదీ తర్వాత కేవైసీ చేయని వాటిని డీయాక్టివేట్ చేస్తామని స్పష్టం చేసింది. ఫాస్టాగ్ వెబ్‌సైట్‌తో పాటు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ (ఔఇ÷అ) వెబ్‌సైట్ ద్వారా కేవైసీ చేసుకోవచ్చని తెలిపింది. అంతకుముందు జనవరి 31 వరకు గడువు విధించిన సంగతి తెలిసిందే.

## సెంట్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సోలన్ జిల్లాలోని బడ్డీ ప్రాంతంలో ఫెర్ఫ్యూమ్ ఫ్యాక్టరీలో శుక్రవారం (ఫిబ్రవరి 2) న ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఫ్యాక్టరీ మొత్తం మంటలు వ్యాపించంతో భారగా పొగ, మంటలు ఎగిసిపడ్డాయి. ఎన్డీఆర్ ఎఫ్,అగ్ని మాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలార్పుతున్నారు. ఈ ప్రమాదంలో 19 మంది గాయాపడ్డారు. ఇప్పటివరకు ప్రమాదం నుంచి 41 మందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు.

## వైజాగ్‌లో దంచికొట్టిన జైస్వాల్

విశాఖపట్నంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో నేటి నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ముందుగా బ్యాటింగ్ చేస్తోంది. రెండో సెషన్ ఆట కొనసాగుతోంది. భారత ఆటగాళ్లు రజత్ పాటిదార్, యశస్వి జైస్వాల్ క్రీజులో ఉన్నారు. యశస్వి జైస్వాల్ ఇంగ్లండ్ బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ.. స్వదేశంలో తొలి సెంచరీ నమోదు చేశాడు. సిక్స్‌తో సెంచరీ పూర్తి చేశాడు. 154 బంతులు ఎదుర్కొని 102 పరుగులతో దూసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో 11 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టాడు. దీంతో టీమిండియా ప్రస్తుతం 51 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ 27 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. అరంగేట్రం ప్లేయర్ రజత్ పాటిదార్ క్రీజులోకి వచ్చాడు.

## బైక్‌పై వెళ్తున్న అభిమానికి సర్‌ప్రైజ్ ఇచ్చిన సచిన్



టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తన అభిమానికి భారీ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. రోడ్డుపై బైక్‌పై వెళ్తున్న తన అభిమానిని ఫాలో అయి మరి మాట్లాడాడు. తన ఆరాధ్య క్రికెటర్‌ను చూసిన సదరు అభిమాని.. ఒక్కసారిగా షాక్ అయ్యాడు. తన అభిమానితో కాసేపు మాట్లాడిన సచిన్.. ఆటోగ్రాఫ్ ఇచ్చి వెళ్లిపోయాడు. ఇందుకుసంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వీడియోకి లైకుల, కామెంట్ల వర్షం కురుస్తోంది. సచిన్ టెండూల్కర్ గురువారం తన స్నేహితుడితో కలిసి కారులో వెళుతుండగా.. రోడ్డుపై ముంబై ఇండియన్స్ జెర్సీని ధరించి ఓ వ్యక్తి బైక్‌పై వెళ్తున్నాడు. ఆ జెర్సీపై 'టెండూల్కర్.. ఐ మిస్ యూ' అని రాసి ఉండడాన్ని సచిన్ చూశాడు. దాంతో ఆ అభిమానిని కారులోనే ఫాలో అయ్యాడు. రద్దీ తక్కువ ఉన్న ప్రాంతంలో కారుని ఆపి.. విమానాశ్రయానికి ఎలా వెళ్లాలని అడిగాడు. సచిన్‌ను చూసిన ఆ అభిమాని ఒక్కసారిగా షాక్ అయ్యాడు. ఆపై తేరుకుని దేవుడికి థాంక్స్ చెపుతాడు. తాను ఎంత పెద్ద ఫ్యానో సచిన్‌కు వివరిస్తాడు. తన చేతి మీద ఉన్న టాటూ, తన కుమారుడి చిత్రాలను టెండూల్కర్‌కి చూపిస్తాడు. సచిన్ ఫొటో కలెక్షన్లన కూడా చూపిస్తాడు. అభిమాని ప్రేమకు సచిన్ ఫిదా అవుతాడు. ఆపై అతడికి ఆటోగ్రాఫ్ ఇచ్చి.. హెల్మెట్ పెట్టుకుని బైక్ నడపడంను ప్రశంసిస్తాడు. తన అభిమానిని కలిసిన వీడియోను సచిన్ టెండూల్కర్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశాడు. 'సచిన్.. టెండూల్కర్‌ని కలిశాడు. నాపై ఇంత ప్రేమ కురిపించడం చూసినప్పుడు నా హృదయం ఆనందంతో నిండిపోయింది. ఊహించని విధంగా వచ్చే ప్రేమే జీవితాన్ని చాలా ప్రత్యేకం చేస్తుంది' అని సచిన్ పేర్కొన్నాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. సచిన్ భారత్ తరఫున 200 టెస్టులు, 463 వన్డేలు, 1 టీ20 మ్యాచ్ ఆడాడు.

## టెస్టు క్రికెట్ ఆడాలంటే ఎంతో ఓపికగా ఉండాలి: సర్ఫరాజ్



తొలి టెస్టులో రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ గాయపడటంతో.. వారి స్థానాల్లో సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, సౌరభ్ కుమార్‌లకు బీసీసీఐ జట్టులో చోటిచ్చింది. అంతకంటే ముందు విరాట్ కోహ్లీ స్థానంలో మధ్యప్రదేశ్ ఆటగాడు రజత్ పాటిదార్ ఎంపికయ్యాడు. రెండో టెస్టులో మిడిలార్డర్‌లో చోటు కోసం పాటిదార్‌తో సర్ఫరాజ్ పోటీపడ్డాడు. అయితే నేడు ఆరంభం అయిన విశాఖ టెస్టు తుది జట్టులో పాటిదార్‌కు స్థానం దక్కడంతో.. సర్ఫరాజ్‌కు నిరాశే ఎదురైంది. దాంతో సర్ఫరాజ్ అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చుస్తున్నారు. ఈ సమయంలో బీసీసీఐకి సర్ఫరాజ్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ వైరల్ అయింది. సర్ఫరాజ్ ఖాన్ వీడియోలో మాట్లాడుతూ%'% 'టెస్టు క్రికెట్ ఆడాలంటే ఎంతో ఓపిక అవసరం. కొన్నిసార్లు మనం తొందరపాటులో పనులు చేస్తూ ఉంటాం. నేను కూడా వీలైనంత త్వరగా టీమిండియాలో అడుగుపెట్టాలని ఎదురుచూసేవాడిని. ఒక్కోసారి తీవ్ర భావోద్వేగానికి కూడా లోనయ్యేవాడిని. అప్పుడు మా నాన్న సర్దిచెప్పేవారు. "ఎప్పుడూ హార్డ్‌వర్క్ చేస్తే.. కచ్చితంగా ఫలితం వస్తుంది. అప్పుడు నిన్ను ఎవరూ ఆపలేరు అని చెబుతుంటారు" అని తెలిపాడు.'ఆత్మ విశ్వాసం, ఓపిక కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని తెలుసుకున్నా. భారత జట్టులో చోటు దక్కడంతో మా నాన్న చాలా సంతోషంగా ఉన్నారు. కోట్లాది మంది జనాభా ఉన్న దేశంలో టీమిండియాలో భాగమయ్యే అవకాశం రావడం పట్ల నాకు గర్వంగా ఉంది. అవకాశం వస్తే తప్పకుండా నిరూపించుకుంటా' అని సర్ఫరాజ్ ఖాన్ చెప్పాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి టెస్టులో పరాజయం పాలైన భారత్.. విశాఖపట్నం టెస్ట్ గెలవాలని చూస్తోంది. భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య శుక్రవారం రెండో టెస్టు మొదలైంది.

## టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన రజత్ పాటిదార్

హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో ఓటమి తర్వాత వైఎస్ఆర్ స్టేడియంలో మ్యాచ్‌ను సమం చేయాలని భారత్ ప్లాన్ చేసింది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ గైర్హాజరు కావడంతో కొత్త ఆటగాళ్లు జట్టులోకి వచ్చారు. ప్రధానంగా మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ రజత్ పాటిదార్ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. "నేను ఎప్పుడూ నెట్స్ వెనుక నుంచి కోహ్లీ బ్యాటింగ్‌ను చూస్తాను. నేను ప్రత్యేకంగా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అతని ఫుట్‌వర్క్, బాడీ మూవ్‌మెంట్‌ని గమనిస్తుంటాను. ఈ విషయాలను నా బ్యాటింగ్‌లో చేర్చేందుకు ప్రయత్నిస్తాను' అంటూ పాటిదార్ చెప్పుకొచ్చాడు. 'నేను రోహిత్ భాయ్‌తో ఎక్కువగా మాట్లాడలేదు. కానీ ఈ పర్యటనలో అతని నుంచి బ్యాటింగ్ గురించి చాలా నేర్చుకున్నాను. నెట్స్‌లో తన అనుభవాలను నాతో పంచుకున్నాడు. ఇవన్నీ నా ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి' అని పాటిదార్ చెప్పాడు. నా అరంగేట్రం టెస్టులో దూకుడుగా బ్యాటింగ్ చేస్తాను' అని తెలిపాడు.

# భారీ స్కోరు దిశగా భారత్

# సెంచరీతో అదరగొట్టిన జైస్వాల్



భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య విశాఖపట్నంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో రెండో టెస్ట్ మ్యాచ్ జరుగుతుంది. ఈ క్రమంలో మొదటి రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి టీమిండియా 6 వికెట్ల నష్టానికి 336 రన్స్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ డబుల్ సెంచరీ దిశగా దూసుకెళ్తున్నాడు. క్రీజులో జైస్వాల్ (179), అశ్విన్ (5) ఉన్నాడు. జైస్వాల్ ఇన్నింగ్స్ లో 17 ఫోర్లు, 5 సిక్స్ లు ఉన్నాయి. టెస్టుల్లో వ్యక్తిగత అత్యధిక స్కోరు సాధించాడు జైశ్వాల్. కాగా.. ఇంగ్లండ్ బౌలర్లలో షోయాబ్ బషీర్, రెహన్ అహ్మద్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. జేమ్స్ అండర్సన్, టామ్ హార్ట్?లీకి చెరో వికెట్ దక్కింది. రెండో టెస్టులో టాస్ గెలిచిన రోహిత్ శర్మ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్లు రోహిత్, జైస్వాల్‌లు ఇన్నింగ్స్ ఆరంభంలో ఆచితూచి ఆడారు. ఇద్దరు బౌండరీలకు పోకుండా.. సింగిల్స్ తీశారు. ఇన్నింగ్స్ 18 ఓవర్‌లో రోహిత్‌కు అరంగేట్ర స్పిన్నర్ షోయబ్ బషీర్ పెవిలియన్ చేర్చాడు. 41 బంతులు ఎదుర్కొన్న రోహిత్ 14 పరుగులు చేసి ఔటయ్యాడు. రోహిత్ శర్మ అనంతరం క్రీజులోకి వచ్చిన శభ్‌మన్ గిల్ ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఆడినా ఆపై వేగం పెంచాడు. ఆ తర్వాత 34 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఇక.. భారత బ్యాటింగ్ లో శ్రేయాస్ 27, రజత్ పటిధార్ 32, అక్షర్ పటేల్ 27, శ్రీకర్ భరత్ 17 పరుగులు చేశారు. టీమ్ ఇండియా విజయానికి, కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి బలమైన బ్యాటింగ్ అవసరం. తొలిరోజు తొలి సెషన్ తర్వాత అది కూడా అప్పుడే అరంగేట్రం చేస్తున్న బౌలర్ ముందు రోహిత్ అందరి అంచనాలను బద్దలు కొట్టాడని చెప్పొచ్చు. ఫిబ్రవరి 2వ తేదీ శుక్రవారం నుంచి విశాఖపట్నం వేదికగా భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభమైంది. తొలి టెస్టు మ్యాచ్‌లో టాస్ ఓడిన టీమ్ ఇండియా భారీ నష్టాన్ని చవిచూసింది. అయితే, ఈసారి కెప్టెన్ రోహిత్ శర్మ అదృష్టం అనుకూలంగా ఉండటంతో వైజాగ్‌లో టాస్ గెలిచాడు. రోహిత్ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. రోహిత్ సరైన నిర్ణయమే తీసుకున్నాడు. కానీ, ఆ నిర్ణయం సరైనదని నిరూపించుకోవడానికి మైదానంలో అవసరమైనది చేయలేకపోయాడు. చర్చలు, ఊహాగానాలు, భయాందోళనలు అన్నీ తప్పని నిరూపిస్తూ విశాఖపట్నం స్టేడియం పిచ్ 3 ఏళ్ల క్రితం చెన్నైలో జరిగిన రెండో టెస్టు మ్యాచ్ మాదిరిగా మాత్రం లేదని తేలింది. ఈ మ్యాచ్‌లోనూ ఇంగ్లండ్ స్పిన్నర్లతో బౌలింగ్ ప్రారంభించినప్పటికీ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత జట్టు దీన్ని సద్వినియోగం చేసుకుని భారీ స్కోరు చేస్తుందన్న అంచనాలు నెలకొన్నాయి. ఇందుకోసం కెప్టెన్ రోహిత్ స్వయంగా పటిష్టమైన ఇన్నింగ్స్ ఆడాల్సిన అవసరం ఏర్పడింది. ఏదిఏమైనా విశాఖ స్టేడియంలో గతంలో ఉన్న రికార్డు చూస్తుంటే ఈసారి భారీ ఇన్నింగ్స్ ఖాయం అనిపించింది. 4 ఏళ్ల క్రితం విశాఖపట్నంలో ఆడిన టెస్టులో రోహిత్ రెండు ఇన్నింగ్స్ ల్లోనూ సెంచరీలు బాదినా ఈసారి మాత్రం అలా చేయలేకపోయాడు. 18వ ఓవర్ వరకు క్రీజులో నిలిచిన రోహిత్.. అది కూడా 20 ఏళ్ల స్పిన్నర్ షోయబ్ బషీర్ బంతికి బోల్తా పడ్డాడు. ఈ మ్యాచ్‌లో అరంగేట్రం చేసి తన నాలుగో ఓవర్ మాత్రమే బౌలింగ్ చేస్తున్న యంగ్ బౌలర్‌కు అడ్డంగా బుక్కయ్యాడు. బషీర్ నిరంతరంగా రోహిత్‌కి రౌండ్ ది వికెట్ బౌల్ చేశాడు. లెగ్ స్టంప్ వైపు బంతిని బౌలింగ్ చేస్తూనే ఉన్నాడు. దీనిపై దూకుడుగా కాకుండా రోహిత్ డిఫెన్స్‌గా మారడంతో ఇంగ్లండ్ దీన్ని సద్వినియోగం చేసుకుంది. లెగ్ స్లిప్ బౌలింగ్‌లో రోహిత్ సింపుల్ క్యాచ్ ఇచ్చాడు. రోహిత్‌కి బషీర్ 6 బంతులు మాత్రమే వేసి వికెట్ అందుకున్నాడు. దీంతో, పొడవాటి ఆఫ్ స్పిన్నర్ బషీర్ తన మొదటి అంతర్జాతీయ వికెట్‌ను పొందాడు. మొదటి బాధితుడు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వంటి దిగ్గజ బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఈ వికెట్ బషీర్‌కు కూడా ప్రత్యేకమైనది. ఎందుకంటే కొన్ని రోజుల క్రితం, వీసా ఆలస్యం కారణంగా, అతను తన జట్టుతో కలిసి భారతదేశానికి రాలేకపోయాడు. అందువల్ల మొదటి టెస్ట్‌కు అందుబాటులో ఉండలేకపోయాడు. బషీర్ విశాఖపట్నంలోనే అరంగేట్రం చేశాడు. అరంగేట్రం చేయడానికి ముందు, బషీర్ 10 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. వాటిలో 10 వికెట్లు మాత్రమే సాధించాడు.

టీమ్ ఇండియా ప్లేయింగ్

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్, రజత్ పటీదార్, శ్రేయాస్ అయ్యర్, శ్రీకర్ భరత్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, ముఖేష్ కుమార్.

ఇంగ్లాండ్ ప్లేయింగ్:

%బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రౌలీ, బెన్ డకెట్, ఆలీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), రెహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, షోయబ్ బషీర్ మరియు జేమ్స్ ఆండర్సన్.

# ప్రో కబడ్డీ లీగ్ 10వ సీజన్ ప్లే-ఆఫ్స్ షెడ్యూల్ విడుదల

ప్రో కబడ్డీ లీగ్ 10వ సీజన్‌లో ప్లే ఆఫ్స్, ఫైనల్స్ షెడ్యూల్ ప్రకటించారు. ప్రో కబడ్డీ లీగ్ 10వ సీజన్‌లో ప్లే ఆఫ్స్, ఫైనల్స్ షెడ్యూల్ ప్రకటించారు. 10 నాకౌట్ దశ మ్యాచ్‌లు ఫిబ్రవరి 26 నుంచి హైదరాబాద్‌లో జరుగుతాయి. ఈ సీజన్ చివరి మ్యాచ్ మార్చి 1న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరగనుంది. పాయింట్ల పట్టికలో మొదటి 2 స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా సెమీ-ఫైనల్‌కు చేరుకుంటాయి. దీంతో పాటు 3, 4, 5, 6వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ఫిబ్రవరి 26న ఎలిమినేటర్ మ్యాచ్ ఆడబోతున్నాయి. 3వ స్థానంలో నిలిచిన జట్టు 6వ స్థానంలో నిలిచిన జట్టుతో మొదటి ఎలిమినేటర్‌లో, 4వ స్థానంలో నిలిచిన జట్టు 5వ స్థానంలో నిలిచిన జట్టుతో రెండో ఎలిమినేటర్‌లో తలపడతాయి. ఫిబ్రవరి 28న, ప్రస్తుత సీజన్‌లో మొదటి సెమీ-ఫైనల్‌లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు ఎలిమినేటర్ 1 విజేతతో, రెండవ సెమీ-ఫైనల్‌లో, రెండవ స్థానంలో నిలిచిన జట్టు ఎలిమినేటర్ 2 విజేతతో తలపడుతుంది. 1 మార్చి 2024న రెండు సెమీ-ఫైనల్‌లలో గెలిచిన జట్ల మధ్య ఫైనల్ ఆడబడుతుంది. ప్లే ఆఫ్, ఫైనల్ తేదీని ప్రకటిస్తూ ప్రో కబడ్డీ లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి మాట్లాడుతూ.. 10 లీగ్ దశలో అభిమానులు గొప్ప మ్యాచ్‌లను చూశారు. నాణ్యత కూడా అద్భుతంగా ఉంది. హైదరాబాద్ అభిమానులు ప్లే-ఆఫ్‌లు, ఫైనల్‌ను చిరస్మరణీయం చేస్తారని మేం ఆశిస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చాడు. ఇప్పటివరకు, 10లో ప్లే-ఆఫ్‌కు చేరిన ఏకైక జట్టు జైపూర్ పింక్ పాంథర్స్. దీంతో పాటు పుణేరి పల్టన్ రెండో స్థానంలో, దబాంగ్ ఢిల్లీ కేసీ మూడో స్థానంలో, పాట్నా పైరేట్స్ నాలుగో స్థానంలో, హర్యానా స్టీలర్స్ ఐదో స్థానంలో, గుజరాత్ జెయింట్స్ ఆరో స్థానంలో, బెంగళూరు బుల్స్ ఏడో స్థానంలో, తమిళ్ తలైవాస్ ఎనిమిదో స్థానంలో, యు ముంబా తొమ్మిదో స్థానంలో, బెంగాల్ వారియర్స్ 10వ స్థానంలో, యూపీ యోధాస్ 11వ స్థానంలో, తెలుగు టైటాన్స్ 12వ స్థానంలో నిలిచాయి. యూపీ యోధాస్ తదుపరి రౌండ్‌కు చేరుకోవడం అసాధ్యం. రానున్న వారంలో మరో రెండు జట్లు ప్లే ఆఫ్స్‌లో చోటు దక్కించుకుంటాయని అంచనా వేయవచ్చు. కాగా, టాప్ 2లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌కు చేరుకునేందుకు ప్రయత్నిస్తాయి. ప్రో కబడ్డీ లీగ్‌లో పాట్నా పైరేట్స్ మూడుసార్లు, జైపూర్ పింక్ పాంథర్స్ రెండుసార్లు, యూ ముంబా, బెంగళూరు బుల్స్, బెంగాల్ వారియర్స్, దబాంగ్ ఢిల్లీ కెసి ఒక్కోసారి టోర్నీని గెలుచుకున్నాయి. 10లో కొత్త ఛాంపియన్ దొరుకుతుందో లేదో చూడాలి.




## ఆర్కె నాయుడు ద 100



మొగలిరేకులు సీరియల్‌లో ఆర్కె నాయుడుగా బుల్లితెర ప్రేక్షకులకు అలరించిన టాలీవుడ్ నటుడు ఆర్కె సాగర్. 'సిద్దార్థ' అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చి, ప్రభాస్ 'మిస్టర్ ఫర్‌ఫెక్ట్', 'షాదీ ముబారక్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక చాలా గ్యాప్ తర్వాత ఆర్కె సాగర్ నటిస్తున్న తాజా చిత్రం 'ద 100' . ఈ సినిమాకు రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో దర్శకుడు రాఘవ్ ఓంకార్ డైరెక్ట్ చేసిన ఇండిపెండెంట్ ఫిలిమ్స్ కు చాల అంతర్జాతీయ అవార్డ్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో 'ద 100' సినిమాతో దర్శకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తుంటే సాగర్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు. ఈ సినిమాపై దర్శకుడు రాఘవ్ ఓంకార్ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో సాగర్ విక్రాంత అనే ఐపిఎస్ అధికారి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిపాడు. ఇక 'ద 100' చిత్రంలో తన పాత్ర కోసం ఆర్కె సాగర్ ఫిట్నెస్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్టర్ చూస్తే అర్థం అవుతుంది. టైటిల్ పోస్టర్ లో పంచింగ్ హ్యాండ్ ని గమనిస్తే.. ఇది ఒక ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తో మంచి యాక్షన్ ఎంతటైనర్ గా రాబోతుందని అర్థమవుతుంది. విక్రాంత్ ఐపిఎస్ పాత్రలో ఆర్కె సాగర్ ఇంప్రెస్ చేయనున్నాడు, ఇదొక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ అలాగే కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయని, ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లే తో ఈ సినిమా ఉంటుందని ఈ చిత్రం నిర్మాతలు తెలిపాడు. ఈ సినిమాకు శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. అర్జున్ రెడ్డి, యానిమల్ ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్స్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనుంది.

## తమిళంలో అడుగు పెట్టిన నీహారిక




మెగా ఫ్యామిలీ నుంచి హీరోయిన్ గా వచ్చిన ఒకే ఒక్క నటి నిహారిక కొణిదెల. ఇటీవలే నిహారిక తన భర్త చైతన్యతో విడాకులు తీసుకుంది. విడాకుల తర్వాత నిహారికా చాలా యాక్టవ్ అయ్యింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు రెగ్యులర్ ఫోటోలు షేర్ చేస్తూ.. అభిమానులకు టచ్ లోనే ఉంటుంది. అయితే హీరోయిన్ గా నిహారిక ఎక్కువ సినిమాల్లో నటించలేదు. ఆమె తిరిగి సినిమాల్లో హీరోయిన్ గా నటించాలని మెగా ఫ్యాన్స్ ఎప్పటినుంచో కోరుకుంటున్నారు. ఎట్టకేలకు ఇప్పుడు నిహారిక సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తుంది. దాదాపు ఐదేళ్ల తర్వాత నిహారిక సినిమాలో నటించనుంది. నిహారిక 2016లో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 'ఒక మనసు' సినిమాతో హీరోయిన్ గా మారింది నిహారిక. ఈ సినిమాలో నాగ శౌర్య హీరోగా నటించాడు. అయితే ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఆతర్వాత ఒకటి రెండు సినిమాల్లో నటించింది. మెల్లగా సినిమాలకు దూరమైన ఈ చిన్నది యూట్యూబ్ వీడియోలు చేస్తూ బిజీ అయ్యింది. ఆ తర్వాత నిర్మాణరంగం వైపు అడుగులేసింది. ఇన్నాళ్లకు మళ్లీ నటనతో ఆకట్టుకోవడానికి రెడీ అవుతుంది నిహారిక. తమిళంలో నిహారిక కొత్త సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి 'మద్రాస్కరణ్' అనే టైటిల్ ను ఖరారు చేశారు. మలయాళ నటుడు షేన్ నిగమ్‌తో కలిసి నిహారిక స్క్రీన్‌ను పంచుకుంటుంది. షేన్‌కి ఇదే తొలి తమిళ సినిమా. నిహారికకు ఇది రెండో తమిళ చిత్రం. గతంలో నిహారిక 'ఒరు నల్ల బల్ పాతు సొల్రన్' అనే తమిళ సినిమాలో నటించింది. తాజాగా ఈ సినిమా నుంచి నిహారిక పోస్టర్ ను రిలీజ్ చేశారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com